"చాలా కాలం క్రిందట అందరూ గర్వించదగ్గ భరతమాత పుత్రుడు గౌతమ బుద్ధుడు ఇలా అన్నారు. ఎవ్వరూ ఓటమి చెందకుండా అందరూ సరిసమాన విజేత లైనప్పుడే అది నిజమైన విజయ ఘటన అనిపించుకుటుంది. నేటి ప్రపంచంలో ఇలాంటి విజయ ఘటన కొరకు మాత్రమే అందరూ శ్రమించాలి. లేకుంటే అది సర్వవినాశనానికి దారితీస్తుంది."

*పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 1960 అక్టోబరు 3 న ఐక్యరాజ్య **సమితి సర్వసభ్య సమావేశంలో** 'వివాదాలు – వైషమ్యాలు' అనే అంశం మీద మాట్లాడుతు అనిన మాటలివి.*

***ఉపోద్ఘాతం:***

**1.** ఇదంత సులభంగా తేల్చిచెప్పే విషయం కాదు. అందుకే రాష్ట్రంలోని సంబంధితులందరి తో విస్తృతంగా సంప్రదింపులు జరిపి, విస్తృత పరిశోధనా కార్యక్రమాన్ని చేపట్టిందీ కమిటీ. సంప్రదింపుల సమయంలో అన్ని రాజకీయ పక్షాలతోను, సంబంధిత వర్గాలతోను పలు అంశాల పై కమిటి చర్చలు జరిపింది. దేశ స్వాతంత్ర్యానంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చోటుచేసుకున్న చారిత్రక, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక సంఘటనలనన్నింటి గురించి చర్చించింది. ముఖ్యంగా ఈ కమిటి తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్ర హోదా ఇవ్వాలనే డిమాండు మీద, సమైక్యాంధ్రగా ప్రస్తుత పరిస్థితినే కొనసాగించాలనే అంశం మీద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పరిస్థితిని అంచనా వేసేందుకు నడుంబిగించింది. ప్రస్తుత విపత్కర పరిస్థితిని పరిష్కరించే మార్గాలను అన్వేషించటం, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కొనసాగేలా చూడటం, ఇందుకుగాను తగిన పరిష్కార మార్గాలను వెదకటం, ఒక సరైన కార్యాచరణ ప్రణాళికను సిఫార్సు చేయటం, దిశానిర్దేశం చేయటం, ఈ కమిటీకి తగిన విధంగా తోచిన సలహాలను లేదా సిఫార్సులను వెల్లడించడం ఈ కమిటీకి అప్పగించబడిన బాధ్యతలు.

ఈ కమిటీ పలు అంశాలను తరచి చూడటం ప్రారంభించాక వాటిని మరింత విస్తృతంగా మరింత లోతుగా ఆధ్యయనం చేయాల్సివచ్చింది. ప్రాంతీయంగానే కాక, జాతీయంగా కూడా పలు సమస్యలను తెచ్చిపెట్టగల ఈ చిక్కుముడిని విప్పడానికి నిర్ణీత కాలవ్యవధిలో చేయటం అసాధ్యం అయినా, నివేదిక సమర్పణలో ఏదైనా జాప్యం ఏర్పడితే అది అసలు అంశాన్నే దెబ్బతీయగలదని, ప్రజల మనోభావాలను రెచ్చగొట్టగలదని, విపరీత పరిణామాలకు దారితీయగలదని కమిటీ ముందుగానే ఊహించింది. అందువల్ల నివేదికను అనుకున్న సమయంలోగా సమర్పించే అంశానికి కమిటీ అగ్రప్రాధాన్యత నిచ్చింది. మా లక్ష్యసాధనలో మా కృషికి సరైన న్యాయం జరిగిందని మాత్రమే విశ్వసిస్తున్నాం.

**2.** చరిత్ర పుటలను తిరగేస్తే 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు వైవిధ్య ప్రాంతాల కలయికతో మొట్టమొదటి భాషా ప్రయుక్త (తెలుగు) రాష్ట్రంగా ఏర్పడింది. ఈ రెండు ప్రాంతాల్లో అత్యధికులు. సమైక్యతను కోరుకోగా మరి కొందరు తెలంగాణా ప్రాంతానికి స్వతంత్ర గుర్తింపు వుండాలని డిమాడు చేశారు. రాష్ట్రావతరణం, కొన్ని ఒడంబడికల మధ్య జరిగింది. తెలంగాణాలోని అభివృద్ధికి నోచుకోని పాంత్రాలను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసే 'పెద్దమనుషుల ఒప్పందం'తో రాష్ట్రావతరణకు మార్గం సుగమమయింది. ఒప్పంద కాలంలో ఈ లక్ష్యాన్ని నెరవేర్చగలమని ఆశించారంతా. అయితే ఆవి పూర్తిగా నెరవేరలేదు. తెలంగాణా, ఆంధ్ర రెండు ప్రాంతాల్లోను 60 దశకం చివర, 70వ దశకం ప్రారంభంలో తీవ్ర వైమనస్యాలు ఏర్పడి రెండు ప్రాంతాల వారూ విడిపోవడానికి సుముఖత కనబర్చారు ఆకాలంలో. శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన ఆరు సూత్రాల పథకం ఉభయ వర్గాల వారికి ఆమోదయోగ్యమయింది. రెండు వర్గాల మధ్య వైమనస్యాలను పోగొట్టి, సమైక్య రాష్ట్రం కొనసాగింపునకు దారి ఏర్పరచింది. ఆ తర్వాత మూడు దశాబ్దాలపాటు రాష్ట్రంలో చెప్పుకోదగ్గ ఆర్థిక, సామాజిక వికాసం ఏర్పడింది. ఫలితంగా నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో అభివృద్ధి పథంలో పయనిస్తున్న రాష్ట్రాలలో ముందుంది.

కాగా ఆర్థిక, సామాజిక రంగాలలో జరిగిన అభివృద్ధే నేటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి తెరలేపిందని వాదన చేయవచ్చు. మరింత రాజకీయ ప్రాదికారం కోసం, అసమానతలు తక్కువగావున్నా ఆ ఉన్న వాటిని త్వరత్వరగా తొలగించుకోవటం కోసం, తెలంగాణ ఏర్పాటు ఉద్యమం ఆవిర్భవించింది ఉద్యమ ఫలితంగా 2009 చివరలో, 2010 ఆరంభంలో శాంతి భద్రతల సమస్య ఏర్పడి ప్రస్తుత కమిటి ఏర్పాటుకు దారి తీసింది.

**3.** లక్ష్య సాధనకుగాను. ఈ కమిటీ ఎంచుకున్న మార్గం, అనుసరించిన పద్ధతులను ఈ నివేదిక తర్వాతి భాగాలలో వివరించడం జరిగింది. పరిశోధించిన అంశాలపై సమగ్ర చర్చల వివరాలను తదుపరి ప్రకరణలో వివరించడమైంది. మొదట్లో కొన్ని సమావేశాలు జరిపిన తర్వాత, వివిధ వర్గాలవారు, ప్రజలు ఇచ్చిన నివేదనలను పరిశీలించిన అనంతరం దర్యాప్తు జరపాల్సిన అంశాలను, తులనాత్మక పరిశీలన జరపాల్సిన అంశాలను ఈ కమిటీ గుర్తించింది. ఈ అంశాలలో చారిత్రక నేపథ్యం, ప్రాంతీయ, ఆర్థిక సంపద విలువల విశ్లేషణ, విద్య–ఆరోగ్యం, నీటి వనరుల లభ్యత, సాగు నీరు, విద్యుత్ ఉత్పాదన, హైదరాబాద్ మహానగరానికి సంబంధించిన అంశాలు, ప్రభుత్వ ఉద్యోగాలు, సామాజిక–ఆర్థిక అంశాలు ఉన్నాయి. అప్పట్లో చివరిది, అతి ముఖ్యమైనది అంతర్గత భద్రత అంశం. ఈ అంశాల మీద వీలయినన్ని గణాంకాల. సమాచారాన్ని సేకరించి, వాటిని తులనాత్మకంగా పరిశీలించటం జరిగింది. ఈ అంశం పరిష్కారానికి ఎన్ని మార్గాలున్నాయో వాటినన్నిటిని చట్టపరంగా, రాజ్యాంగపరంగా పరిశీలించి ఈ నివేదిక అధ్యాయం 9లో భవిష్య పురోగమనం కింద ఇవ్వడమైనది.

**4.** తులనాత్మక పరిశీలన అనంతరం ప్రత్యేక తెలంగాణ కొరకు, సమైక్యాంధ్ర కొరకు డిమాండ్లు రెండూ అనుసరణీయంగా అగుపించ సాగాయి. మరికొన్ని పరిష్కారమార్గాలను కూడా ఇవ్వటం జరిగింది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోను, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోను వెనుకబడిన ప్రాంతాల అంశాన్ని ఎత్తి చూపడం జరిగింది. వీటిని కొన్ని వర్గాలవారు తమ నివేదికల్లో పేర్కొనగా కమిటి వీటిని పరిశీలించింది. అన్ని అంశాలను పరిశీలించిన అనంతరం రాష్ట్రాన్ని సమైక్యంగా వుంచటమే మంచిదన్న అభిప్రాయానికి కమిటీ వచ్చింది. తెలంగాణలో తిరిగి ప్రత్యేక రాష్ట్ర డిమాండుకు దారితీసిన బలమైన కారణాలను, సరైన వాదనలను కొట్టివేయ లేక పోయినా సమైక్యమే మంచిదన్న అభిప్రాయం కమిటీ కలిగింది. ఈ అంశాలన్నిటి గురించి నివేదికలోని అధ్యాయాలలో విపులంగా చర్చించడమైంది. ఈ విధంగా కమిటీ కి అప్పగించిన లక్ష్యాన్ని పూర్తి చేయగలిగాం. సవివరణతో కూడిన మన పరిపాలనా విధానం, ఈ వివాదాస్పద అంశంపై సముచిత నిర్ణయాన్ని గైకొనగలదని కమిటీ ఆశిస్తోంది.

**లక్ష్యసాధనకు ఎంచుకున్న మార్గాలు - అనుసరించిన పద్ధతులు**

**కమిటీ - లక్ష్యాలు**

ఆంధ్రప్రదేశ్ లోని 8 గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో 2010 జనవరి 5 న కేంద్ర హోంమంత్రి సమావేశమైన తర్వాత భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో సంప్రదింపులకు ఒక కమిటీని ఏర్పరచింది. హోంశాఖ కార్యదర్శి డి.ఒ. లేఖ 2010 ఫిబ్రవరి 3 నాటి ప్రకారం (అనుబంధం - ఎ.ఎం.1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర డిమాండును, ప్రస్తుత సమైక్యాంధ్ర హోదాను కొనసాగించడం పట్ల వివిధ గ్రూపులతో, అన్ని రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపేందుకు ఈ కమిటీ ఏర్పడింది.

1. **శ్రీ జస్టిస్ బి. ఎన్. శ్రీకృష్ణ** చైర్మన్
రిటైర్డుజడ్జి, భారత సుప్రీంకోర్టు

2. **ప్రొఫెసర్ (డా) రణ్‌బీర్ సింగ్**
వైస్ ఛాన్సలర్, నేషనల్ లా యూనివర్సిటి, ఢిల్లీ సభ్యులు

3. **డా. అబుసలె షరీఫ్**
సీనియర్ రిసెర్చ్ ఫెలో అంతర్జాతీయ ఆహార విధి విధాన పరిశోధనా సంస్థ, ఢిల్లీ సభ్యులు

4. **ప్రొఫెసర్ (డా) రవీందర్ కౌర్**
ప్రొఫెసర్, హ్యూమానిటిస్, సోషల్‌సైన్సెస్ డిపార్ట్‌మెంట్ సభ్యులు

5. **శ్రీ వి.కె. దుగ్గల్ ఐఎఎస్ (రిటైర్డ్)**
మాజీ కేంద్ర హోంశాఖ కార్యదర్శి సభ్య కార్యదర్శి

**లక్ష్య సాధనకు ఎంచుకున్న ప్రధానమార్గం**

ఉత్తర్వుల ప్రకారం చైర్మన్, కార్యదర్శి, ఇతర సభ్యులు 2010 ఫిబ్రవరి 3 న కమిటీలో చేరారు. చైర్మన్‌కు పనిచేస్తున్న సుప్రీంకోర్టు జడ్జి హోదాను కల్పించారు. కార్యదర్శికి కేంద్ర సహాయ మంత్రి హోదాను కల్పించారు. ముగ్గురు ఇతర సభ్యులను పార్ట్‌టైం ప్రాతిపదికన నియమించారు. (అనుబంధం-ఎఎం 2,ఎఎం 3) కేంద్ర హోంశాఖ, తేది మార్చి 3,2010 నాటి లేఖ నం; 12012/1/2009-ఎస్.ఆర్ (పిటి-1) ప్రకారం (దీనిని హోంశాఖ 2007,ఆగష్టు 14 నాటి లేఖ నం 5/12013/9/2004 సి,యస్,ఆర్ తొ కలిపి చదువు కోవాలి.) ఈ కమిటీలో నియామకాలు జరిగాయి.

కమిటీ విధులను, హోంశాఖ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి 2010 ఫిబ్రవరి 12 నాటి లేఖనం. 12012/1/2009 ఎస్.ఆర్.లో దిగువ తెలిపిన విధంగా ఏర్పరిచారు. (అనుబంధం - ఎఎం-4)

**1.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం డిమాండు వల్ల, సమైక్యాంధ్ర కోసం ఏర్పడ్డ డిమాండు వల్ల ఏర్పడ్డ పరిస్థితిని పరిశీలించడం.

**2.** రాష్ట్రంలో. జరిగిన అభివృద్దిని రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి పున పరిశీలన జరిపి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల అభివృద్ధి, ఉన్నతికి దాని ప్రభావాన్ని పరిశీలించటం.

**3.** రాష్ట్రంలో ఇటీవల ఏర్పడ్డ పరిణామాల ప్రభావం ప్రజల్లోని వివిధ వర్గాలపై ...మహిళల మీద, పిల్లల మీద విద్యార్థుల మీదా మైనార్టీల మీద, ఇతర వెనుక బడిన తరగతుల వారి మీదా, షెడ్యూల్డు కులాలు, తెగల మీద ఏ విధంగా వుందో పరిశీలించడం.

**4.** 1,2,3 ఆంశాలను (పైన పేర్కొన్నవి) పరిశీలిస్తూ ప్రధానంగా దృష్టి సారించాల్సిన ప్రధాన అంశాలను గుర్తించడం.

**5.** ప్రజల్లోని అన్ని వర్గాల వారితో ముఖ్యంగా అన్ని రాజకీయ పార్టీలతో పైన తెలిపిన అంశాలపై సంప్రదింపులు జరపడం - వారి అభిప్రాయాలను సేకరించడం, రాజకీయ పార్టీల నుండి ఇతర సంస్థల నుండి, ప్రస్తుత విపత్కర పరిస్థితుల వల్ల ప్రజల్లో ని అన్ని వర్గాల వారి సంక్షేమాన్ని కాపాడేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో అడిగి తెలుసుకోవడం, ఈ విషయమై సరైన, తగిన పరిష్కార మార్గాలను కనిపెట్టడం, కార్యాచరణ ప్రణాళికను, దిశా నిర్దేశాన్ని సిఫార్సు చేయడం.

**6.** పైన తెలిపిన అంశాల మీద ఇతర సంస్థలైన పరిశ్రమ రంగం, వాణిజ్య రంగం, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు వంటి వాటితో సంప్రదింపులు జరిపి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి వారివారి అభిప్రాయాలను సేకరించడం.

**7.** కమిటి తనకు సరైనదని తోచిన ఏ ఇతర సలహా లేదా సిఫారసును చేయవచ్చు.

కమిటి తన నివేదికను 2010 డిసంబరు 31 లోగా సమర్పించాలని నిర్దేశించడమైనది. కమిటీ తన మొదటి సమావేశాన్ని 2010 ఫిబ్రవరి 13న ఢిల్లీలో నిర్వహించింది.

లక్షసాధనకు ఎంచుకున్న ప్రధానమార్గం

ప్రభుత్వం తనకిచ్చిన బాధ్యతలను నెరవేర్చేందుకు మొట్టమొదటగా కమిటీ ఏ విధానాలను పద్ధతులను మౌలికంగా అవలంబించాలో నిర్ణయించుకొంది. ఈ నిర్ణయంలో కమిటీ తన లక్ష్యాలను ప్రధానంగా దృష్టిలో వుంచుకొంది. కమిటీ సభ్యులు తమలో తాము సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం ఈ సునిశిత అంశంతో క్రియాశీలక సంప్రదింపుల మార్గం ద్వారానే వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నారు. 2010 మే 4 నాటి (అనుబంధం, ఎ,ఎం, 5) ప్రభుత్వ అధికారిక ప్రకటన నెం 12012/1/2009 - ఎస్ ఆర్ (పిటి-1) లో ఈ విధానానికి పూర్తి సమ్మతిని తెలియజేస్తూ పనితీరు విధానాలను కూడా నిర్దేశించారు. ఆ అధికారిక ప్రకటనలో ఇతర విషయాలిలా వున్నాయి:

కమిటీ తను విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చేందుకు తన స్వంత విధానాన్ని ఏర్పరచుకోవాలి. కమిటీ అవసరమని భావించిన పక్షంలో తగిన వ్యక్తులని భావించిన వారిచేత తన కవసరమైన అంశాలపై దర్యాప్తును జరిపించవచ్చు లేదా పరీక్షించ వచ్చు. భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ శాఖలు  కాలానుగతంగా కమిటీ కోరిన సమాచారాన్ని, దస్తావేజులను ఇచ్చి తమ వంతు సాయాన్ని చేయాలి.

కమిటీ తన బాధ్యతలను నెరవేర్చేందుకు కేంద్ర హోంశాఖ తన 2010 మార్చి 16 నాటి లేఖనం: 12012/1/2009 - ఎస్ ఆర్ ద్వారా 28 మంది అధికార్లను, సిబ్బందిని నియమిస్తూ వారిని కమిటీ కి అప్పగించింది. ఇవికాక కేంద్ర హోంశాఖ 2010 మార్చి 11 నాటి తన కార్యాలయ మెమోరాండం నం: 12012/1/2009 - ఎస్ ఆర్ ప్రకారం (దీనిని - 2010 మార్చి 10, 12 నాటి అదే నెంబరు ఆఫీసు మెమోరాండంతో కలిపి చదువు కోవాలి) కమిటీకి అవసరమైన సాంకేతిక సహాయాన్ని, బడ్జెట్‌ను సమాకూర్చమని అంతర్ రాష్ట్ర సచివాలయమండలిని ఆదేశించింది (అనుబంధాలు - ఎ.ఎం7) మొదటి కొన్ని వారాలు కమిటీ కొద్ది పాటి సిబ్బంది తోను, సచివాలయ సహాయంతోను పనిచేసింది (కార్యాలయానికి అవసరమైన అన్నిహంగులను ఏర్పరచేందుకు కొంత సమయం పడుతుంది కనుక). ఈ కాలాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన లభ్యమయిన సమాచారాన్ని సేకరించి, అధ్యయనం చేసేందుకు కమిటి వినియోగించుకొంది.

**మౌలిక విధానాన్ని ఎంచుకున్న తర్వాత కమిటీ తన లక్ష్యసాధనలో అనుసరణీయ మార్గాన్ని ఈ విధంగా ఎంపిక చేసుకుంది:-**

ఎ. జాతీయ రాష్ట్రీయ పత్రికలలో. బహిరంగ ప్రకటన లివ్వడం ద్వారా సలహాలను, అభిప్రాయాలను తెలిపేందుకు ప్రజలను ఆహ్వానించడం.

బి. వివిధ రాజకీయ పార్టీలతోను, ఇతర గుర్తింపు పొందిన సంస్థలతోను చర్చలు జరపడం.

సి. సంక్లిష్టమైన, ప్రధానమైన అంశాల మీద, విశ్లేషణాత్మక, ప్రయోగాత్మక అధ్యయనాలను జరిపేందుకు విషయనిపుణుల, పేరొందిన విద్యా పరిశోధనా సంస్థల సేవలను వినియోగించుకొనడం.

డి. సమస్యల మూలాలను కనిపెట్టేందుకు జిల్లాలకు, గ్రామాలకు క్షేత్రపర్యటనలు చేయడం.

ఇ. మేధావులు, సీనియర్ రాజకీయ వేత్తలు, రిటైరైన అధికార్లు, న్యాయకోవిదులు మొదలగు వారితో విడివిడిగా లోతైన చర్చలు జరపటం.

ఎఫ్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి, భారత ప్రభుత్వ మంత్రిత్వశాఖల నుండి, ఇతర సంబంధిత సంస్థల నుండి అవసరమైన సమాచారాన్ని, గణాంకాలను రాబట్టడం.

జి. పై విధానాలన్నిటి ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించటం, మదింపు వేయడం.

హెచ్. కమిటీ కి నిర్ధేశించిన చివరి 2–3 నెలల కాలాన్ని, అంతవరకూ సంప్రదింపుల ద్వారా, నిరవధిక పరిశోధన ద్వారా సేకరించిన సమాచారాన్ని ఉపయోగించుకుని ప్రభుత్వానికి నివేదిక సమర్పణలో గడపడం.

పైన తెలిపిన అనుసరణీయ మార్గం ద్వారా కమిటీ తన కప్పగించిన బాధ్యతలను రెండు దశలలో పూర్తిచేయగలిగింది.

మొదటి దశలో సంబంధిత అంశానికి చెందిన పూర్తి సమాచారాన్ని సేకరించడం. కాగా రెండవదశలో సంబంధిత అంశాలపై అంతర్గత విశ్లేషణ, ప్రభుత్వానికి సమర్పించేందుకు నివేదిక తయారీలు వున్నాయి. లక్ష్య సాధనకు అనుసరణీయ పద్ధతులను, మార్గాలను గురించి, కమిటీ కార్యాచరణ ప్రణాళిక గురించి తర్వాతి పేరాలలో విపులంగా చర్చించడమైంది.

బహిరంగ నోటీసులు

నిర్ధేశిత పని, దాని ప్రాధాన్యత తెలుపుతూ ఒక బహిరంగ ప్రకటనను ( అనుబంధం ఎ,ఎం9) 2010 ఫిబ్రవరి20వ తేదీనాడు ఢిల్లీలోని 5 ప్రధాన దిన పత్రికల్లో, ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాలకు సంబంధించిన 32 తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ, హిందీ దిన పత్రికల్లో ప్రకటన ఇవ్వడమైంది. అందులో నోటీసు తేదీనుండి, 30 రోజుల్లోగా నిర్ధేశిత వివిధ అంశాలమీద రాజకీయ పార్టీలు, వివిధ వర్గాల వారు, విడివిడి వ్యక్తులు, సంస్థలు, సంఘాలు తమ అభిప్రాయాలను ఇవ్వవచ్చునని కోరడమైంది ప్రజల్లో అన్ని వర్గాల వారితో ముఖ్యంగా అన్ని రాజకీయ పార్టీలతో పైన తెలిపిన అంశాలపై సంప్రదింపులు జరపటం – వారి అభిప్రాయాలను సేకరించడం, రాజకీయ పార్టీల నుండి ఇతర సంస్థల నుండి ప్రస్తుత విపత్కర పరిస్థితుల వల్ల ప్రజల్లో ని అన్ని వర్గాల వారి సంక్షేమాన్ని కాపాడేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో అడిగి తెలుసుకోవడం, ఈ విషయమై సరైన, తగిన పరిష్కార మార్గాలను కనిపెట్టడం, కార్యాచరణ ప్రణాళికను, దిశా నిర్దేశాన్ని సిఫార్సు చేయడం. బహిరంగ ప్రకటన ఇవ్వడం వెనుక ముఖ్య ఉద్ధేశం ప్రజల్లో అన్ని వర్గాల వారిని సంప్రదించాలనే. ముఖ్యంగా రాజకీయ పార్టీలు, పరిశ్రమ, వాణిజ్యం, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, మహిళా సంఘాలు, విద్యా సంఘాలు, మైనార్టీ ప్రాతినిద్యాలు వగైరా వగైరా ల వారిని సంప్రదించి, వారి నుండి అభిప్రాయాలను, సలహాలను రాబట్టాలనే. ఇదికాక కమిటీ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్‌లో గుర్తింపు పొందిన 8 రాజకీయ పార్టీల నాయకులకు విడివిడిగా లేఖలను 2010 ఫిబ్రవరి 18 న రాసి బహిరంగ ప్రకటన అడ్వాన్సు ప్రతిని జత చేసి పంపారు (అనుబంధం – ఎ.ఎం–10). 2010 ఫిబ్రవరి 20 నాటి బహిరంగ ప్రకటనలో తెలిపిన 30 రోజుల సమయం 2010 మార్చి 21 నాటికి ముగుస్తుండగా ఆ తేదీని పొడిగించమని, కమిటీ కోరిన అంశాలను లోతుగా క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సిన అవసరం వున్నందున మరింత సమయం అవసరమని విజ్ఞాపనలు వచ్చాయి. అందువల్ల రెండవ బహిరంగ ప్రకటనను అదే 37 దిన పత్రికల్లో 2010 మార్చి 22 న ఇస్తూ కాలవ్యవధిని 2010 ఏప్రిల్10 వ తేదీ వరకు పొడిగించడం జరిగింది.

పై రెండు బహిరంగ ప్రకటనలకు స్పందన అమితంగా లభించింది. రాజకీయ పార్టీల నుండి, అత్యధిక సంఖ్యలో ప్రజల నుండి నివేదికలు అందాయి. మూడవ బహిరంగ ప్రకటనను 2010 డిసంబరు 28 న 37 వార్తా పత్రికల్లో అభిప్రాయాలను, సలహాలను తెలిపిన వారందరికీ కృతజ్ఞత చెబుతూ ప్రచురించడమైంది.

**అధ్యయనం**

కమిటీకి అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించేందుకు కొన్ని సాంకేతిక అంశాల మిశ్రమాలను అధ్యయనం చేయాల్సివున్నందు వల్ల ఆ అంశాల లో అధ్యయనానికి హోంశాఖ అనుమతిని పొందడమైంది. కమిటీ లక్ష్యసాధనకు ఈ దిగువ నాలుగు అధ్యయనాలను నిర్వర్తించడమైంది.

**1.** "ఆంధ్రప్రదేశ్ లో నీటి వనరులు – సాగు నీరు అంశాల అధ్యయనం" దీనిని కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ శ్రీ ఎ.డి. మొహిలెకు అప్పగించడమైంది.

**2.** "ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ రంగ సంబంధిత అంశాలు – అధ్యయనం" దీనిని కేంద్ర విద్యుత్ రంగ అధారిటి మాజీ చీఫ్ ఇంజినీర్ శ్రీ వి.బి. గుప్తాకు అప్పగించడమైంది.

**3.** "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగాలలో, తెలంగాణ ప్రాంతంలోని విద్యా సంస్థల్లో రిజర్వేషన్‌కు సంబంధించి (రాజ్యాంగ అధికరణ 371 డి ప్రకారం, ప్రభుత్వ ఉత్తర్వు 610, ఈ అంశం మీద వేరే ఇతర హామీలు/ ఒప్పందాలు వుంటే వాటితో కలిపి) ఏవైనా అసమానతలు వుంటే వాటికి సంబంధించిన అధ్యయనం" – దీనిని శ్రీ ముఖేష్ కక్కరే, ఐ ఎఎస్ (రిటైర్డ్) (డైరెక్టర్ జనరల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రెగ్యులేషన్ & కాంపిటీషన్, న్యూఢిల్లి) కి అప్పగించడమైంది.

**4.** "హైదరాబాద్ మహానగరానికి సంబంధించిన అంశాలపై అధ్యయనం" – దీనిని న్యూఢిల్లి లోని విధాన పరిశోధనా కేంద్రానికి అప్పగించటం జరిగింది.

ఈ అధ్యయనాల గురించిన విధులను గూర్చి, సమగ్ర చర్చల అనంతరం నిర్ణయం తీసుకోవడమైంది. ఈ అధ్యయనాలు కమిటి లక్ష్యానికి, బాధ్యతలకు సంబంధించిన అంశాలకు లోబడి సాంకేతిక, ద్రవ్యపర, న్యాయ, రాజ్యాంగ, సామాజిక, ఆర్థిక అంశాలకు మాత్రమే పరిమిత. మైవుంటాయి. ఈ అంశాలపై అధ్యయనం చేసేందుకు నిపుణుల/సంస్థల ఎంపిక సంబంధిత రంగాలలో వారి నైపుణ్యతను బట్టి చేయడం జరిగింది. నిపుణుల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తుది నివేదికలను దాఖలు చేసేముందు నివేదికల ముసాయిదాను పరిశీలించి కమిటీ మదింపు వేసింది. అన్ని సంబంధిత అంశాలను విశ్లేషించి. కలపడం జరిగిందన్న నిర్ధారణ కోసం అవసరమైన చోటల్లా వ్యాఖ్యానాలను చొప్పించడమైంది.

**సంప్రదింపులు**

వివిధ వర్గాలతో సంప్రదింపులు రెండు దశలలో జరిగాయి. మొదటి దశలో 2010 ఫిబ్రవరి 20 న మొదటి బహిరంగ ప్రకటన వెలువడిన అనంతరం రాజకీయ పార్టీలు, సంబంధిత గ్రూపులవారు, విడివిడి వ్యక్తులు, కమిటీకి తమ ప్రతిపాదనలను సమర్పించిన వెంటనే సంప్రదింపుల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ వర్గాలతో, వ్యక్తులతో, సంగ్రహ సంప్రదింపులను ఢిల్లీలో కమిటి కార్యదర్శి జరిపారు. రెండవ దశలో వివిధ రాజకీయ పార్టీలతో, వర్గాలతో లాంఛన ప్రాయంగా సమావేశాలను 2010 ఏప్రిల్ 16 నుండి నిర్వహించడమైంది. ఆ తర్వాత సంప్రదింపులు హైద్రాబాద్ లోనే ఎక్కువగా జరిగాయి. వందకుపైగా వర్గాలతో – రాజకీయపార్టీలు

ఇతర సామాజిక, ఆర్థిక రంగాల వర్గాల వంటి వాటితో చర్చలు జరిగాయి. ఢిల్లీలోను, హైదరాబాద్ లోను చర్చలు జరిపిన వివిధ రాజకీయ పార్టీల / వర్గాల/ సంస్థల వివరాలు అనుబంధం - ఎ.ఎం.-13లో వున్నాయి. ఈ సంప్రదింపుల ఫలితంగా అశేష సమాచారాన్ని, ఎంతో విలువైన విషయ సేకరణను పోగ్రి చేయగలిగాం.

**క్షేత్ర పర్యటనలు**

ఈ కమిటీ లేదా దాని సభ్యులు రాష్ట్రంలోని అన్ని 23 జిల్లాలలోను పర్యటించారు. క్షేత్ర స్థాయిలో మనోభావాలను తెలుసుకునేందుకు పలుగ్రామాలను సందర్శించటం కూడా జరిగింది. ఈ పర్యటనలు నిర్ణీత పద్ధతిలో జరిగాయి.

జిల్లాలలో, గ్రామాలలో జరిపిన పర్యటనల్లో ఈ కమిటీకి రాజకీయ పార్టీలనుండి, ప్రజల నుండి అత్యంత సహకారం, మద్ధతు లభించింది. వారి నుండి సేకరించిన సమాచారం కమిటీకి ఎంతో ఉపయుక్తంగా వుండింది,

**కమిటి/ సభ్యుల సమావేశాలు**

ప్రారంభంనుండి నెలకు రెండు మార్లయినా సమావేశం కావాలని కమిటీ నిర్ణయించుకొంది. కమిటీ ఏర్పడ్డ నాటి (2010 ఫిబ్రవరి) నుండి 34 సార్లు సమావేశమైంది (అనుబంధం - ఎ.ఎం14) విధాయకం ప్రకారం కమిటీ సమావేశాల్లో, కార్యదర్శి, సభ్యులతో అంశాల వారీగా చర్చలు జరిపి ప్రాథమిక నిర్ణయాలకు వస్తారు. ఈ నిర్ణయాలను తర్వాతి సమావేశాల్లో అనుమతి కోసం పూర్తి స్థాయి కమిటీ ముందుంచుతారు.

**నివేదిక**

పై విధానాలన్నిటి నుండి సంగ్రహించిన లేదా ప్రోదిచేసిన సమాచారం అధారంగా కమిటీ ముందున్న అంశాలను అంతర్గతంగా విశ్లేషించి మదింపు వేయడమైంది. ఆ తర్వాత కమిటీ తననివేదికను రూపొందించి, దానిని ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను సమగ్రంగా, నైపుణ్యంతో, సరైన రీతిలో. సమర్పించామన్న తృప్తితో ఈ కమిటీ వుంది.

**సేవల గుర్తింపు-కృతజ్ఞతలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత యధాస్థితిని కొనసాగిస్తూ  సమైకాంధ్ర వుండాలనే డిమాండు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే డిమాండులలోని వివిధ అంశాలను సమగ్రంగా విచారించమని ప్రభుత్వం కమిటీకి అప్పగించిన బాధ్యత వివిధ కోణాలతో పరిశీలించాల్సినది, వివిధ మిశ్రమాలు, చిక్కు ముడులతో ఉన్నది. ఈ బాధ్యతను, లక్ష్యాన్ని సాధించాలంటే వివిధ సంస్థల, వ్యక్తుల స్వయం. కృషి, అకుంఠిత సేవ ప్రత్యేకంగా అవసరం. నివేదిక తయారీలో కమిటీ తన లక్ష్యాన్ని చేరుకునేందుకు కమిటీ కి సేవలందించిన వారి జాబితా చాలా పొడవైంది. వారికి ఒక్కొక్కరి పేరునా ప్రత్యేక కృతజ్ఞతలను తెలపడం సాధ్యం కాదు.

ప్రారంభంలో ఈ కమిటి హోంశాఖలోని పరిపాలనా విభాగానికి కృతజ్ఞతలను తెలుపుకుంటోంది. ఈ విభాగం సమయం వచ్చినప్పుడల్లా కమిటీ కి తన స్నేహ హస్తాన్ని అందించి తోడ్పడింది. కమిటీ లక్ష్యాన్ని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేందుకు పరిపాలనా పరంగాను,వ్యూహాత్మకంగానూ సరైన సమయంలో సాయం అందించినందుకు గాను ఈ కమిటీ కేంద్ర హోంమంత్రి  శ్రీ  పి. చిదంబరంగారికి, హోంశాఖ కార్యదర్శి శ్రీ జి.కె పిళ్లైగారికి, మంత్రిత్వశాఖలో ఇతర సంబంధిత అధికార్లకు తన ధన్యవాదాలను ఇందుమూలంగా తెలుపుతోంది.

కమిటీకి అడిగినపుడల్లా విలువైన సమాచారాన్ని అందిస్తూ సాయపడిన వివిధ మంత్రిత్వశాఖల కార్యదర్శులకు. ఇతర సంస్థలకు కమిటీ కృతజ్ఞతలను తెలుపుకుంటోంది. ఈ మంత్రిత్వశాఖల, ప్రభుత్వ శాఖల, సంస్థల జాబితా (అనుబంధం-ఎ,1)లో ఉంది.

ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను అనుసరణీయ మార్గంలో, పద్ధతుల్లో నెరవేర్చాలన్నదే కమిటీ ప్రథమ కర్తవ్యం. పలు అంతర్గత చర్చల అనంతరం, బాధ్యత ప్రాముఖ్యతను దృష్టిలో వుంచుకుని లక్ష్యసాధనకు క్రియాశీలక సంప్రదింపుల విధానాన్ని మార్గాన్ని ఎంచుకుందీ కమిటీ. అందువల్ల తన లక్ష్యాన్ని ఉటంకిస్తూ ఒక బహిరంగ ప్రకటనను 2010 ఫిబ్రవరి 20వ తేదినాడు ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు,ఉర్దూ, ఇంగ్లీషు ,హిందీ పత్రికల్లోను, ఢిల్లి నుండి వెలువడే ప్రముఖ ఇంగీషు దినపత్రికల్లోను వెలువరించింది. ఈ బహిరంగ ప్రకటన ముఖ్యోద్దేశం అన్ని రంగాల ప్రజలతో సంప్రదింపులు జరపడం. ముఖ్యంగా రాజకీయ పార్టీలతో, పరిశ్రమరంగాలతో వాణిజ్య రంగంతో, కార్మిక సంఘాలతో,రైతు సంఘాలతో మైనార్టీలు, షెకు/షెతె/వెత వర్గాలవారితో, నాన్‌గెజెటెడ్ ఉద్యోగులతో, లాయర్లతో , ఇంజనీర్లు వగైరాల వారితో సంప్రదింపులు జరిపి లక్ష్యం మేరకు వివిధ అంశాలపై వారివారి సలహాలను, అభిప్రాయాలను సేకరించడం ఈ బహిరంగ ప్రకటన ముఖ్య ఉద్దేశం. రెండవ బహిరంగ ప్రకటన 2010 మార్చి 22న వెలువడింది. ఈ కమిటీ తమ అమూల్య అభిప్రాయాలను, సలహాలను ఇచ్చిన రాజకీయ పార్టీల నాయకులకు, ప్రతినిధులకు, సంస్థలకు, ఇతర వర్గాలకు, సమాజంలోని వివిధ వర్గాలకు, అందరికీ తన కృతజ్ఞతలను తెలుపుకుంటోంది. ఈ ముఖ్యాంశం మీద అనేక ఇతర ఉపాంశాలను ప్రజలనుండి వాస్తవాలను ప్రతిబింబించే సలహా రూపంలో పొందగలగడం మాకెంతో స్ఫూర్తిన్ని కలుగజేసింది.

ఈ అంశానికి సంబంధించిన కొంత కీలక సమాచారం కోసం నాలుగు పరిశోధనాత్మక అధ్యయనాలు చేయమని కమిటీ విషయ నిపుణులకు, పేరొందిన పరిశోధనా సంస్థలకు బాధ్యతను అప్పగించింది. ఆ అధ్యయనాల జాబితాను, సంస్థల, వ్యక్తుల పేర్లను ఈ నివేదికలోని లక్ష్యసాధనకు ఎంచుకున్న మార్గాలు, అనుసరించతగ్గ పద్ధతులు అధ్యాయంలో ఇవ్వడమైంది. ఈ అధ్యయనాలు సంబంధిత అంశాల మీద విస్తృతంగా జరిగి లోతైన విశ్లేషణకు దారి కల్పించాయి. ఇవి కమిటీకి ఎంతో ఉపయుక్తమయ్యాయి. ఈ అధ్యయనాలు జరిపిన వ్యక్తులకు, సంస్థలకు కమిటీ తన కృతజ్ఞతలను తెలుపుకుంటోంది.

కమిటీ తన సమావేశాలను ఎక్కువగా హైద్రాబాద్‌లో నిర్వహించింది. ఇదేకాక కమిటీ లేదా దాని సభ్యులు రాష్ట్రంలోని 23 జిల్లాల్లో గ్రామ స్థాయిలో విస్తృత పర్యటనలు జరిపారు. వాస్తవ అభిప్రాయాలను, అట్టడుగు మనోద్వేగాలను తెలుసుకునేందుకే ఈ పర్యటనలు జరిగాయి. ఈ నేపథ్యంలో కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి, ఇతర సంస్థల యాజమాన్యాలకు, లేక్‌వ్యూ అతిథి గృహం, జూబిలీ హాల్, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వ పరిపాలన సంస్థ వంటి వాటికి-సమావేశాలప్పుడు వారు చేసిన పూర్తి సహాయ సహకారాలకు గాను తన కృతజ్ఞతలను తెలుపుకుంటోంది. ఈ కమిటీ ప్రత్యేకంగా గౌరవ గవర్నర్ ఇఎస్.ఎల్ నరసింహన్‌కు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ రోశయ్యకు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డికి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్‌వి ప్రసాద్‌కు, మాజీ డిజిపి శ్రీ గిరీష్ కుమార్‌కు, ప్రస్తుత డిజిపి శ్రీ కె. అరవిందరావుకు, జిఎడి ముఖ్య కార్యదర్శి శ్రీ ఆర్,ఎం.గోనెలకు, ఇతర సీనియర్ అధికార్లకు, జిల్లా స్థాయి, పౌర, పోలీసు అధికార్లకు, సహాయక సిబ్బందికి, పౌరసంఘాలకు తన కృతజ్ఞతలను తెలుపుకుంటోంది.

ఈ కమిటీ రాష్ట్ర ప్రభుత్వపు నోడల్ అధికారిగా తన విశిష్ట సేవలను అందించిన డా.రాజీవ్ శర్మ, ఐ.ఎ.ఎస్., డైరెక్టర్ జనరల్, సెంటర్ ఫర్‌గుడ్ గవర్నెన్స్, ప్రోటోకాల్ తదితర వ్యవహారాలను సమర్ధవంతంగా నిర్వహించినందుకుగాను ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎన్.వి.రమణారెడ్డి (ప్రోటోకాల్) కి ప్రత్యేక కృతజ్ఞతలను తెలుపుకుంటోంది.

ఈ కమిటీకి అంతర్రాష్ట్ర సచివాలయ మండలి ఆధికార్ల నుండి, సిబ్బంది నుండి పరిపాలనా పరమైన సహకారం లభించింది కమిటీ ఉన్న 11 నెలల కాలంలో కార్యదర్శులు శ్రీ ముకుల్ జోషి, శ్రీ అజయ్ ఆచార్యలు పనిచేసి కమిటీకి పూర్తి సహాయ సహకారాలను అందించారు. కమిటీ అవసరాలను గుర్తించి పని చేయడమేగాక లభ్యమైనట్టి అన్ని వనరులను వీరు కమిటీ ముందుంచగలిగారు. ప్రత్యేక అదనపు కార్యదర్శులు, సలహాదార్లు శ్రీ శశి ప్రకాష్, శ్రీ ఎ.కె.పట్నాయక్‌లు కమిటీకి పూర్తి సహాయ సహకారాలను అందించగలిగారు. నిజానికి అంతర్ రాష్ట్ర సచివాలయ మండలి తన సాధారణ సేవలను కమిటీకి అందించడంతోబాటు అదనంగా చేసిన సేవలను కూడా గుర్తించడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం కమిటీకి అయిదుగురు సీనియర్ సలహాదార్లను/సలహాదార్లను, వారి అశేష అనుభవాల ప్రకారం ఏర్పాటు చేసింది. శ్రీ రవిథింగ్రా (రిటైర్డ్ ఐఎఎస్) ను సీనియర్ కన్సల్టెంట్‌గా నియమించింది. ఆయన అదనపు కార్యదర్శి అండ్ సలహాదారుగా ఐఎస్‌సిఎస్ , ప్రధానకార్యదర్శి, హిమాచల్ ప్రదేశ్‌కు పని చేసి ఐఎస్‌సిఎస్‌లోకార్యదర్శిగా రిటైరయ్యారు. శ్రీ ఎస్.డి. శర్మ (రిటైర్డ్ ఐఎఎస్) సీనియర్ కన్సల్టెంట్‌గా నియమితులయ్యారు. ఆయనకూడా ఐఎస్‌సిఎస్‌లో అదనపు కార్యదర్శి అండ్ సలహాదారుగా పనిచేసి, జార్ఖండ్ ప్రభుత్వ రెవెన్యూ బోర్డు సభ్యులుగా రిటైరయ్యారు. శ్రీ బి, ఎల్, జోషి సీనియర్ కన్సల్టెంట్‌గా నియమితులయ్యారు. ఈయన ఎన్ సి ఎ ఇ ఆర్ లో సీనియర్ ఎకనమిస్టుగా రిటైరయ్యారు.

శ్రీమతి ప్రదీప్ బొలీనా కూడా శ్రీ.ఎస్.డి, శర్మ తర్వాత కన్సల్టెంట్‌గా నియమితులయ్యారు. ఆమె మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖలో జాయింట్ కార్యదర్శిగా రిటైరయ్యారు.

డాక్టర్ అమిత మొత్వాని కూడా సీనియర్ కన్సల్టెంట్‌గా నియమితులయ్యారు. ఈమె ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన జీసస్ అండ్ మేరి కళాశాల కామర్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్. శ్రీ వి. వెంకటేశన్ కన్సల్టెంట్‌గా నియమితులయ్యారు. ఈయన గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలో డైరెక్టర్‌గా రిటైరయ్యారు.

ఈ సీనియర్ సలహాదార్లు సంబంధిత సమాచారాన్ని సేకరించడంలో సమర్ధవంతంగా పనిచేసి దానిని నివేదికలోని వివిధ అధ్యాయాల్లో చొప్పించారు. ఈ కమిటీ తన నివేదిక తయారీలో సభ్యులకు అనుబంధంగా పనిచేసిన శ్రీ ఇలియాస్ పాషాకు, శ్రీ మతి మేఘనశర్మకు కృతజ్ఞతలు తెలుపుకుంటోంది. శ్రీ పాషా కర్నాటక ప్రభుత్వ అధికారి. ఈ యన కమిటీకి డిప్యూట్ అయి కమిటీకి కొండంత అండగా నిలిచారు. అదేవిధంగా శ్రీమతి శర్మ కూడా ఆమెకు అప్పగించిన విధులను సకాలంలో సక్రమంగా నిర్వహించి అందరి మన్ననలను అందుకో గలిగారు. వీరందరు కాక ప్రొఫెసర్ జి.ఎస్.భల్లా, డాక్టర్ గుర్మయిల్ సింగ్ (ఇరువురూ వ్యవసాయ నిపుణులు) శ్రీ కేతన్ ముఖజా ( న్యాయ నిపుణులు), శ్రీ అనురాగ్ కుమార్ (ఐఐటి, ఢిల్లీ), శ్రీ దేవేంద్రకుమార్, శ్రీమతి వీర్పల్ కౌర్, శ్రీ మతి జయకోఠి (వీరందరూ ఎన్‌సిఎఇఆర్ ఉద్యోగులు) తమ తమ సంబంధిత రంగాల్లో ప్రతిభను కనబర్చ గలిగారు.

కమిటీకి చెందిన, ఐఎస్‌సిఎస్ కు చెందిన ఇతర సీనియర్ అధికార్లందరూ కమిటీ వున్న పూర్తి కాలంలో తగిన కృషి చేశారు. డైరెక్టర్లు శ్రీ అమితాబ్ ఖర్న్‌వాల్, బి.జాన, కె.పి.మిశ్ర జె.బి.సిన్హాలకు, డైరెక్టర్లు శ్రీ ఆర్. వైద్యనాథన్, ఎ.కె.శర్మ, సుశీల్ కుమార్ల కు ఇక్కడ ప్రత్యేక కృతజ్ఞతాభి నందనలు తెలపాల్సి వుంది.

వీరుకాక అండర్ సెక్రటరీలు, సెక్షన్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది (ఐఎస్‌సిఎస్ – కమిటీ లకు చెందినవారు) తమ చేతనైనంత సహకారం చూపి కమిటీ సజావుగా తన పనిని చేసుకు పోయేందుకు తోడ్పడ్డారు. కమిటీ పనిలో చొరవను, ప్రతిభను కనబర్చిన అధికార్ల జాబితా ఇంతటితో ఆగలేదు. కమిటీ కార్యదర్శికి, ఐఎస్‌సిఎస్ కార్యదర్శికి వ్యక్తి గత సిబ్బందిగా నియమితులైన వారుచూపిన శ్రద్ధకు కూడా కమిటీ కృతజ్ఞతలను తెలుపుతోంది. ఈ విషయంలో కమిటీ తన ప్రత్యేక కృతజ్ఞతలను శ్రీ ఎంఎం శర్మకు (సీనియర్ ప్రిన్సిపల్ ప్రయివేట్ సెక్రటరి) టిఎస్ భుంభ్రా (ప్రయివేట్ సెక్రటరి), సుదర్శన్ కుమార్ (ఆసిస్టెంట్)లకు (వీరందరూ కమిటీ కార్యదర్శి వ్యక్తి గత సిబ్బంది), శ్రీమతి రాజ్‌కుమారి కెవ్లాకి (పర్సనల్ స్టాఫ్ ఆఫీసర్), శ్రీ ఇంద్రజిత్ ఆరోరా (ప్రయివేట్ సెక్రటరి) లకు (వీరిద్దరు ఐఎస్‌సిఎస్ కార్యదర్శి సిబ్బంది) తెలుపుతోంది. కమిటీ ప్రోటోకాల్ అసిస్టెంట్ గా తన విధులను పరిపూర్ణంగా నిర్వహించిన శ్రీ సుదర్శన్ కుమార్‌ను కమిటీ శ్లాఘిస్తోంది. ఈ కమిటీ తన పూర్తి సిబ్బందికి, అధికార్లకు, ఐఎస్‌సిఎస్ అధికార్లకు, సిబ్బందికి అందరకు మరోమారు పేరుపేరునా తన కృతజ్ఞతలను తెలియజేస్తోంది.

ముందుగా చెప్పినట్లే ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలను తెలపటం సాధ్యంకాదు. కమిటీ తనకు సాయమందించిన సంస్థలకు, వ్యక్తులందరకు కృతజ్ఞతలు తెలియజేసినా, కొందరి పేర్లను అనుకోకుండా వదలివేసి వుండవచ్చు. అందువల్ల కమిటీ తనకు సాయం, సహకారం అందించిన అన్ని సంస్థలకు, అందరు వ్యక్తులకు మరోమారు కృతజ్ఞతలను తెలుపుకుంటోంది.